తెలంగాణ స్వరాష్ట్ర సమరయోధ పత్రిక
# జనంసాక్షి
www.janamsakshi.org
ఖమ్మం - నల్లగొండ
భద్రాద్రి కొత్తగూడెం సూర్యపేట యాద్రాద్రి భువనగిరి
మంగళవారం
26 మార్చి 2024
పేజీలు : 08



# ఘనంగా హోలీ పండుగ వేడుకలు

హోలీ సంబురాలు ఘనంగా జరుగుతున్నాయి. పిల్లల నుంచి పెద్దల వరకు రంగుల జడిలో తడిసిపోతున్నారు. యువతీ యువకులు రెయిన్స్ డాన్సులు చేస్తూ ఆకట్టుకున్నారు. ఇక రాజకీయ నాయకులు కూడా రంగులతో తడిసిపోయారు. ఇక హోలీ పండుగను పురస్కరించుకుని తెలంగాణ ప్రజలందరికీ రేవంత్ రెడ్డి శుభాకాంక్షలు తెలిపారు. ప్రేమ, ఆప్యాయత,సంతోషం, శాంతి, సౌభ్రాతృత్వానికి ప్రతీకగా నిలిచే రంగుల పండుగను ప్రతి ఒక్కరూ ఎంతో ఆనందంగా జరుపుకున్నారు.






## ప్రేమ అనురాగాలకు చిహ్నం హోలీ పండుగ..

### భద్రాద్రి, కొత్తగూడెం జిల్లా ఎస్పీ రోహిత్ రాజ్..

**ఇల్లందు మార్చ్ 25 (జనం సాక్షి ):**
ప్రేమ అనురాగాలకు చిహ్నమైన హోలీ పండుగతో ఆప్యాయతలు స్నేహభావం మరింత బలపడతాయని భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ఎస్పీ రోహిత్ రాజ్ అన్నారు. సోమవారం కొత్తగూడెం పోలీస్ హెడ్ క్వార్టర్ లో పోలీసు సిబ్బందితో కలిసి ఎస్పీ హోలీ సంబరాల్లో పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రంగుల పండుగ హోలీ కి ప్రత్యేకమైన ప్రాధాన్యతతో పాటు విశేషం ఉందన్నారు. చెడుపై మంచి విజయం సాధించినందుకు ప్రతీకగా హోలీని జరుపుకోవడం ఆనవాయితీగా వస్తుందన్నారు.



ఎన్ని అవరోధాలు ఎదురైనా సరే పోరాడి గెలవడం హోలీ పండుగలో దాగి ఉన్న నిగూడ అర్ధాన్ని తెలియపరుస్తుందన్నారు. పండుగ రోజున ప్రతి ఒక్కరూ కలిసి హోలీ శుభాకాంక్షలు తెలుపుకుంటూ ఒకరిపై మరొకరు రంగులు చల్లుతూ ఆనందంగా సంబరాలను నిర్వహించుకుంటారన్నారు. అనంతరం సంబరాల్లో పాల్గొన్న ఇల్లందు సీఐ కరుణాకర్ ను శాంతి భద్రతల విషయంలో ప్రత్యేకంగా అభినందిస్తూ రంగులు చల్లి హోలీ శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లాలోని ఆయా పోలీస్ అధికారులు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## కనీస వేతనాలు పెంచాలి..

### సీఐటీయూ డిమాండ్..

**ఇల్లందు మార్చి 25 (జనం సాక్షి )**
భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ఇల్లందు సింగరేణి ఏరియాలో షెడ్యూల్డ్ కార్మికులలో పెరిగిన ధరలు అనుగుణంగా కనీస వేతనాలు పెంచాలని సిఐటియు జిల్లా సహాయ కార్యదర్శి అబ్దుల్ నబి అన్నారు. శుక్రవారం సింగరేణి కాంట్రాక్ట్ కార్మిక సంఘం సీఐటియు అధ్వర్యంలో సి ఎస్ పీ బస్తీ, సీ హెచ్ పీ పని ప్రాంతాల లారీ అడ్డాలు, ఎస్ అండ్ పీ సీ ఆఫీసు లలో మీటింగ్ లు నిర్వహించారు. ఈ సందర్భంగా జరిగిన సభలలో ఆయన పాల్గొని మాట్లాడుతూ మార్కెట్లో పెరిగే ధరలకు అనుగుణంగా మరియు సుప్రీంకోర్టు జడ్జిమెంట్ ప్రకారం శాస్త్రీయంగా వేతనాలు కనీస 26000 వేల రూపాయలు తగ్గకుండా నిర్ణయించాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో ఇల్లందు ఏరియా సింగరేణి కాంట్రాక్ట్ కార్మిక సంఘం బ్రాంచ్ నాయకులు, సిఐటియు మండల కన్వీనర్ తాళ్లూరి కృష్ణ మరియు కోల్ లారీ డ్రైవర్ లు, క్లీనర్లు, మెకానిక్,హెల్పర్లు, ప్రైవేటు సెక్యూరిటీ గార్డులు పాల్గొన్నారు.



# సమస్యలను పరిష్కరించాలంటూ మౌన ప్రదర్శన..

**కోదాడరూరల్ మార్చి 25 (జనం సాక్షి)**




పెట్రోలియం డీలర్లు ఎదుర్కొంటున్న పలు సమస్యలను పరిష్కరించాలని కోరుతూ సోమవారం జిల్లా పెట్రోల్ డీలర్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో పట్టణంలో మౌన ప్రదర్శన నిర్వహించారు ముందుగా గుడిబండ రోడ్డు లో గుడుగుంట్ల అప్పయ్య ఫంక్షన్ హాల్ లో సమావేశాన్నినిర్వహించారు ఈ సందర్భంగా జిల్లా అధ్యక్షుడు ఇమ్మడి రమేష్ మాట్లాడుతూ తాము దశాబ్దాల కాలంగా పెట్రోల్ బంకులను నిర్వహిస్తున్నామన్నారు వినియోగదారులకు కావలసిన అన్ని రకాల సేవలను సదుపాయాలను అందిస్తున్నామన్నారు తమకు ఆయిల్ కంపెనీలు చెల్లిస్తున్న కమిషను గత ఏడు సంవత్సరాలుగా ఎలాంటి పెంపుదల లేకుండాచెల్లిస్తున్నారన్నారు బంకులలో నిర్వహణ ఖర్చులు విద్యుత్ చార్జీలు తదితర ఖర్చులు పెరగడంతో ప్రస్తుతం తమకు వచ్చే కమిషన్ సరిపోవడం లేదన్నారు ఇప్పటికైనా ప్రభుత్వం స్పందించి తమ కమిషను పెంచడంతోపాటు ఇతర సమస్యలను పరిష్కరించాలని డిమాండ్ చేశారు అనంతరం డీలర్లు నోటికి నల్ల వస్త్రాన్ని కట్టుకొని మౌన ప్రదర్శన చేశారు ఈ కార్యక్రమంలో డీలర్లు గరినే శ్రీధర్ వంగవీటి లోకేష్ గన్నవరపు నాగరాజు శేషు, చంద్రయ్య తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా హెూలీ పండుగ వేడుకలు..

**ఇల్లందు ఆర్యవైశ్య సంఘం, వాసవి క్లబ్ ఆధ్వర్యంలో..**

**ఇల్లందు మార్చి 25 (జనంసాక్షి)**



భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ఇల్లందు పట్టణంలో హెూలీ పండుగ వేడుకలు ఆర్యవైశ్య సంఘం మండల, పట్టణ,అధ్యక్షులు పొద్దుటూరి నాగేశ్వరరావు, అర్వ పల్లి రాధాకృష్ణ,వాసవి క్లబ్ అధ్యక్షులు పుల్లూరు సతీష్ వారి ఆధ్వర్యంలో అంగరంగ వైభవంగా నిర్వర్తించారు. ఆర్యవైశ్యులు అందరూ కలిసి సాక్షాత్తు ఆ రాధాకృష్ణుడే మురిసి పోయే విధంగా ఆర్యవైశ్య సంఘం సత్రం నుండి మొదలుకొని మెయిన్ రోడ్డు నుంచి జగదాంబ సెంటర్ వరకు వచ్చి అక్కడినుండి ఆమ్ బజార్ కలుపుకొని ఇల్లందు పురవీధులలో చిన్న పెద్దలు తారతమ్యం లేకుండా రంగులు చల్లుకుంటూ ఒకరిని ఒకరు పలకరించుకుంటూ, ఆలింగనం చేసుకుంటూ, రంగుల ప్రపంచంలో హెూలీ వేడుకలు నిర్వర్తించి రథయాత్ర కొనసాగించారు. ఈ కార్యక్రమం అనంతరం అందరు కలిసి కండే రమేష్ ఏర్పాటుచేసిన సహపంక్తి భోజనాల కార్యక్రమాన్ని విజయవంతం చేశారు. ఈ కార్యక్రమంలో ఇల్లందు పట్టణంలోని ఆర్యవైశ్యులందరూ పాల్గొని ఆర్యవైశ్య సంఘం ,వాసవి క్లబ్ వారికి కృతజ్ఞతలు తెలిపారు.

## కానిస్టేబుల్ నాగరాజుకు ఘన సన్మానం..

**ఇల్లందు ఆర్యవైశ్య సంఘం, వాసవి క్లబ్ ఆధ్వర్యంలో..**

ఇల్లందు 25 (జనం సాక్షి):



భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ఇల్లందు మండల పరిధిలోగల కోటిలింగాల క్రాస్ రోడ్డు వద్ద శుక్రవారం జరిగిన రోడ్డు ప్రమాదంలో గాయపడిన కిషన్ అనే వ్యక్తికి కానిస్టేబుల్ నాగరాజు సి పి ఆర్ పద్ధతి నీ వినియోగించి అతని ప్రాణాలు కాపాడడం జరిగింది. ఆ సందర్భంలో భాగంగా కానిస్టేబుల్ నాగరాజును ఈరోజు ఆర్యవైశ్య సంఘం వాసవి క్లబ్ ఆధ్వర్యంలో ప్రొద్దుటూరు నాగేశ్వరరావు, అర్వపల్లి రాధాకృష్ణ, పొల్లూరి సతీష్ లు కానిస్టేబుల్ చేసిన సేవను గుర్తించి శాలువాతో సన్మానించి, మెమొంటో అందజేసి ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో ఇల్లందు పట్టణ మండల ఆర్యవైశ్య సంఘం సభ్యులు అందరూ పాల్గొని హర్షం వ్యక్తం చేశారు.

## ఘనంగా హెూలీ పండుగ నిర్వహణ..

## జిఎం జాన్ ఆనంద్ ఆధ్వర్యంలో..

ఇల్లందు మార్చి 25 (జనం సాక్షి న్యూస్) భద్రాద్రి, కొత్తగూడెం జిల్లా ఇల్లందు సింగరేణి ఏరియా నందు ఈరోజు హెూలీ పండుగను జిఎం జాన్ ఆనంద్ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఏరియా జనరల్ మేనేజర్ జాన్ ఆనంద్ మాట్లాడుతూ.. ఐక్యతకు, ఆత్మీయతకు ప్రతీకగా నిలిచే రంగుల పండుగ హెూలీ అని ఈ పండుగ ప్రతి సింగరేణి ఉద్యోగుల జీవితాల్లో సంతోషాన్ని సంబరాలను నింపాలని, ఇల్లందు పట్టణ ప్రజలకు మరియు ఉద్యోగులకు వారి కుటుంబాలకు హెూలీ పండుగ శుభాకాంక్షలు తెలిపారు. తదుపరి ఏరియాలోని వివిధ విభాగాల అధిపతులు మరియు అధికారులు వారి కుటుంబ సభ్యులందరూ ఘనంగా హెూలీ పండుగను జరుపుకున్నారు.ఈ కార్యక్రమంలో ఎస్ ఓటు జీఎం మల్లారపు మల్లయ్య, ఏజియం(ఐడి) గిరిధర్ రావు, ఏరియా ఇంజనీర్ నరసింహారాజు, విజయం పర్సనల్ జీవి మోహన్ రావు ఇతర అధికారులు మరియు వారి కుటుంబ సభ్యులు పాల్గొన్నారు.



## ఘనంగా హెూలీ సంబరాలు

సుజాతనగర్ (జనంసాక్షి) మార్చి 25

హెూలీ పండుగను పురస్కరించుకొని సుజాతనగర్ మండలంలోని వివిధ గ్రామాలలో హెూలీ పండుగను సోమవారం ఘనంగా నిర్వహించుకున్నారు

ఉదయాన్నే పిల్లలు పెద్దలు యువకులు మహిళలు కేరింతల కొడుతూ ఒకరిపై ఒకరు రంగు నీళ్లు చల్లుకుంటూ హెూలీ పండుగకు శుభాకాంక్షలు తెలియజేసుకున్నారు

కొంతమంది యువకులు కోడిగుడ్లు వివిధ రకాల రంగులను చల్లుకొని వీధులలో తిరుగుతూ సందడి చేస్తూ హెూలీ పండుగ సంబరాలు అంబరాన్నంటాయి

ప్రేమ ఆప్యాయతల నడుమ ఒకరికొకరు పలకరించుకుంటూ తమ కష్టాలను మరిచి సుఖ సంతోషాలతో ఎల్లప్పుడూ సంతోషంగా స్నేహభావంతో ఉండాలంటూ అందరూ ఆనందాన్ని వ్యక్తం చేశారు.





## ఘనంగా హెూలీ వేడుకలు..

### రంగుల్లో మునిగి తేలిన ప్రజలు..

తుంగతుర్తి మార్చి 25 (జనంసాక్షి)

మండల కేంద్రంతో పాటు మండల పరిధిలోని వివిధ గ్రామాల్లో సోమవారం హెూలీ పండుగ సంబరాలు ఘనంగా జరుపుకున్నారు. ఏ గ్రామంలో చూసినా ఏ వీధిలో చూసిన హెూలీ వేడుకలు ప్రజలను కనువిందులుగా చేశాయి చిన్నారులు. యువతీ యువకులు. పెద్దలు రంగుల్లో మునిగితేలారు. పలుచోట్ల హెూలీ సందర్భంగా కామ దహనం నిర్వహించారు. చిన్న పెద్ద కలిసి ఆడుతూ పాడుతూ ఒకరిపై ఒకరు రంగులు పూసుకుంటూ కేరింతలతో సందడి చేశారు. ముఖ్యంగా మహిళలు చిన్నారులు యువతీ యువకులు ఒకరిపై ఒకరు రంగులు చల్లుకుంటూ డాన్స్ చేశారు. ముఖ్యంగా యువకులు ద్విచక్ర వాహనాలపై వీధిలో కేరింతలు కొడుతూ హెూలీ వేడుకల్లో పాల్గొన్నారు. దీంతో అన్ని వర్గాల ప్రజలు హెూలీ పండుగను ఘనంగా జరుపుకున్నారు హెూలీ పండుగ వారి వారి జీవితాల్లో ఒక నూతన ఉత్తేజాన్ని నింపినట్టుంది.

## ప్రజలంతా సుఖ సంతోషాలతో మెలగాలి

**కుందూరు రఘువీర్ రెడ్డి, కాంగ్రెస్ పార్టీ నల్గొండ పార్లమెంట్ అభ్యర్థి**



నలగొండ బ్యూరో, మార్చ్ 25,(జనం సాక్షి)

నల్గొండ జిల్లా ప్రజలంతా హెూలీ వేడుకలు సుఖ సంతోషాలతో జరుపుకున్నారని, ప్రతి కుటుంబం ఆనందాలతో మెలగాలని కాంగ్రెస్ పార్టీ నల్లగొండ పార్లమెంట్ అభ్యర్థి కుందూరు రఘువీర్ రెడ్డి అన్నారు.కుందూరు రఘువీర్ రెడ్డి నాగార్జునసాగర్ నియోజకవర్గంలో హెూలీ వేడుకల్లో పాల్గొన్నారు. కార్యకర్తలతో కలిసి హెూలీ వేడుకలు జరుపుకున్నారు. ప్రజల మధ్యలో ఈ హెూలీ పండుగను జరుపుకోవడం చాలా సంతోషంగా ఉందన్నారు.ప్రజలందరికి, హెూలీ పండుగ నుండి అంతా మంచి జరగాలని ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ ముఖ్య నాయకులు కార్యకర్తలు నియోజకవర్గ ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

## పిల్లలమర్రిలో ఘనంగా రథోత్సవం

సూర్యాపేట ప్రతినిధి(జనంసాక్షి):



సూర్యాపేట మున్సిపల్ పరిధిలోని పిల్లలమర్రి శ్రీ చెన్నకేశవ స్వామి వారి 120వ వార్షిక బ్రహ్మోత్సవాల్లో భాగంగా సోమవారం తెల్లవారుజామున రథోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు.శ్రీ చెన్నకేశవ స్వామి దేవాలయం నుంచి గ్రామ పురవీధుల్లో పురాతనమైన రథంపై స్వామి వార్ల ఉత్సవ విగ్రహాలను ఉంచి ఊరేగించారు.అనంతరం హెూలీ వేడుకలను జరుపుకున్నారు.డీజే పాటలకు మహిళలు,యువత రంగులు చల్లుకుంటూ, నృత్యాలు చేస్తూ ఉత్సాహంగా గడిపారు.ఈ కార్యక్రమంలో చైర్మన్ రాజబాబు రెడ్డి, కౌన్సిలర్ బచ్చలకూరి శ్రీనివాస్, వంశపారంపర్య ధర్మకర్త ఉమ్మెంతల ఆహ్లాదరావు, ఉమ్మెంతల హరిప్రసాదరావు, అర్చకులు మరింగంటి వరదాచార్యులు, ముడుంబై రఘువరన్ ఆచార్యులు, దరూరి రాఘవాచార్యులు, గోమఠం రాఘవాచార్యులు, డైరెక్టర్లు చెరుకుపల్లి కృష్ణయ్య, మంగపండ్ల మల్లికార్జున్, కుమ్మరికుంట్ల జానయ్య, చెరుకుపల్లి సైదమ్మ, గంపల శంకర్ తదితరులు పాల్గొన్నారు.

# ఎటు చూసినా ఎండిపోతున్న వరి పంటలు

**రైతులను నిండా ముంచిన వ్యవసాయ శాఖ అధికారులు**
**రైతుల ఉసురు పోసుకుంటున్న వ్యవసాయ శాఖ అధికారులు**
**రైతులకు ముందస్తు సమాచారం ఇవ్వకుండా**
**మొద్దు నిద్రలో వ్యవసాయ శాఖ అధికారులు**
**వరికి బదులు ఆరుతడి పంటలు**
**వేయాలని సూచిస్తే ఈపరిస్థితి వచ్చేది కాదు**
**వర్షపాతంపై కనీస అవగాహన లేని**
**వ్యవసాయ శాఖ అధికారులు**
**అసలు వ్యవసాయ శాఖ అధికారులతో ఏమన్నా**
**రైతులకు ప్రయోజనం ఉందా!**
**గ్రామాలలో కరువు విలయతాండవం**
**రైతులను, కౌలు రైతులను కాంగ్రెస్ ప్రభుత్వం**
**ఆదుకోవాలని రైతుల దీనంగా వేడుకుంటున్నారు..**





**మర్రిగూడ, మార్చి 25, జనంసాక్షి:**
మర్రిగూడ మండల వ్యాప్తంగా ప్రస్తుతం ఎటుచూసినా ఎండిన పంటలు, అడుగంటిన చెరువులు, కుంటలు, బావులు కనిపిస్తున్నాయి. అనధికార విద్యుత్ కోతలు, నీళ్లు లేక పంటలు ఎండిపోతుండడంతో అన్నదాతలు ఆందోళన చెందుతున్నారు. కండ్ల ముందే ఎండిపోతున్న పంటలను చూసి రైతులు కన్నీళ్లు పెడుతున్నారు. దీంతో చాలామంది రైతులు బోర్లు వేస్తున్నారు. అయినా చుక్క నీరు రావడం లేదు, రైతులకు వర్షపాతం పై ముందస్తు సమాచారం ఇవ్వకుండా వ్యవసాయ శాఖ నిర్లక్ష్యం వల్లనే రైతులకు ఈ దుస్థితి ఏర్పడింది, వర్షపాతంపై కనీస అవగాహన కూడా లేని వ్య వ సా య ం శాఖ, వరి పంటకు బదులు ఆరుతడి పంటలు వేయాలని రైతులను అప్రమత్తం చూస్తే ఈ నష్టం కొంతవరకైనా తగ్గేది, రైతులకు సలహాలు సూచనలు ఇవ్వవలసినటువంటి వ్యవసాయ శాఖ పూర్తిగా విఫలమైందని చెప్పవచ్చు, గత ప్రభుత్వ లక్ష్యాలను కూడా వ్యవసాయ శాఖ అధికారులు నెరవేర్చలేకపోయారు, అసలు వ్యవసాయ శాఖ అధికారులతో రైతులకు ఏమైనా మేలు జరుగుతుందా! మర్రిగూడ మండల వ్యాప్తంగా 5,078 ఎకరాలలో వరి పంట సాగు అవుతుంది, వరి కోతకు వచ్చే సమయానికి సగానికి పైగా నీళ్లు లేక ఎడిపోతున్నట్లు అంచనాకొస్తుంది, దీంతో రైతులు తీవ్రంగా నష్టపోయే ప్రమాదం ఉంది, రైతులను, కౌలు రైతులను ప్రభుత్వం వెంటనే ఎండిన పంట పొలాలను గుర్తించి ఆదుకోవాలని రైతులు ప్రాధాయపడుతున్నారు.



## నల్లగొండ జిల్లా ప్రజలకు హెూలీ శుభాకాంక్షలు

### బిఆర్ఎస్వి రాష్ట్ర కార్యదర్శి నిరసనమెట్ల అశోక్



**నల్గొండటౌన్, మార్చి 25 (జనంసాక్షి):**
నల్గొండ పట్టణంలో సంబరంగా హెూలీ జరుపుకున్న బిఆర్ఎస్వి రాష్ట్ర కార్యదర్శి నిరసనమెట్ల అశోక్, ఈ సందర్భంగా సిఐ పరుశురాంకు హెూలీ రంగులు పూసి శుభాకాంక్షలు తెలియజేశారు. అనంతరం సీఐ మాటాడుతూ పట్టణ ప్రజలందరికి హెూలీ శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో పోలీస్ సిబ్బంది మరియు టిఆర్ఎస్ నాయకులు గోవర్ధన్ శ్రావణ్ మల్లేష్ వెంకన్న ప్రవీణ్ తదితరులు పాల్గొన్నారు.

## సరిహద్దు వద్ద చెక్ పోస్ట్ ఏర్పాటు



**మేళ్లచెరువు, (జనం సాక్షి):**
పార్లమెంట్ ఎన్నికల నేపథ్యంలో ఆంధ్ర -తెలంగాణ రాష్ట్రాల సరిహద్దు బుధవాడ వద్ద పోలీస్ చెక్ పోస్ట్ ను ఏర్పాటు చేసినట్లు సిఐ రజిత రెడ్డి తెలిపారు. సోమవారం బుధవాడ వద్ద చెక్ పోస్ట్ ఏర్పాటు చేసిన సందర్భంగా ఆమె మాట్లాడుతూ చెక్ పోస్టుల వద్ద నిరంతరం వాహనాల తనిఖీ ఉంటుందని, సరిహద్దు ద్వారా డబ్బు, మద్యం అక్రమ రవాణా జరగకుండా పోలీసులు ప్రతి వాహనాలను క్షుణ్ణంగా తనిఖీ చేయాలనీ ఆదేశించారు. ఎన్నికల కమిషన్ ఆదేశానుసారం 50 వేల రూపాయలకంటే ఎక్కువగా ఉంటే వాటి వివరాలను తప్పని సరిగా ప్రయాణికులుకలిగి ఉండాలన్నారు. చెక్ పోస్టుల వద్ద ఏమైనా వాహనాలు, వ్యక్తులు అనుమానస్పదంగా ఉంటే వెంటనే కట్టడి చేసి పై అధికారులకు వాటి వివరాలను పంపించాలన్నారు. నిరంతర గస్తీతో పాటు మఫ్టిలో పోలీసుల నిరంతర నిఘా ఉంటుందన్నారు. ఎన్నికల కోడ్ ముగిసే వరకు ప్రయాణికులు చెక్ పోస్టుల వద్ద ఉండే పోలీసులకు సహకరించాలన్నారు. సిఐ తో పాటు కోదాడ రూరల్ ఎస్సై, స్థానిక ఎస్సై పరమేష్, పోలీసు సిబ్బంది ఉన్నారు.

## కోదాడలో ఘనంగా హెూలీ సంబరాలు..

**పెద్ద ఎత్తున పాల్గొన్న యువత...**

**హెూలీ శుభాకాంక్షలు తెలిపిన ప్రెస్ క్లబ్ జిల్లా అధ్యక్షులు అంజి గౌడ్ ..**

**కోదాడ,మార్చి 25(జనం సాక్షి):**
కోదాడలో హెూలీ సంబరాలు కలర్ ఫుల్ గా జరుపుకున్నారు. సోమవారం కోదాడలో సంబరాలు అంబరానంటాయి. ఉరకలేసే ఉత్సాహంతో యువత విద్యార్థులు రంగులతో వీధుల్లోకి వచ్చి పరస్పరం చల్లుకున్నారు. ఆటపాటలలో మునిగి తేలారు. పెద్ద ఎత్తున హెూలీ ఆడారు. ప్రజా ప్రతినిధులు, ఉద్యోగులు పండుగ నిర్వహించుకున్నారు. పట్టణంలోని 30 వ వార్డులో జరిగిన హెూలీ సంబరాలలో టియుడబ్ల్యూజే హెచ్ 143 రాష్ట్ర కార్యవర్గ సభ్యులు,సూర్యాపేట జిల్లా ప్రెస్ క్లబ్ అధ్యక్షులు కారింగుల అంజన్ గౌడ్ యువతతో, ప్రజలతో కలిసి హెూలీ వేడుకలో పాల్గొన్నారు. నియోజకవర్గ ప్రజలకు, జర్నలిస్టులకు హెూలీ శుభాకాంక్షలు తెలిపారు. సహజసిద్ధమైన రంగులతో హెూలీ జరుపుకోవడం ఆనందంగా ఉందన్నారు. ఈ కార్యక్రమంలో మదర్ తెరిసా యూత్ సభ్యులు, శ్రీరామ గణేష్ ఉత్సవ కమిటీ సభ్యులు పాల్గొన్నారు.



## కోదాడ లో ఘనంగా అయ్యప్ప జన్మదిన వేడుకలు..

### వేడుకలను పురస్కరించుకొని పలుచోట్ల అన్నదాన కార్యక్రమాలు..

**కోదాడ, మార్చి 25 (జనంసాక్షి):**
హరిహర పుత్ర అయ్యప్ప స్వామి జన్మదిన వేడుకలను కోదాడ పట్టణంలో సోమవారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా అయ్యప్ప స్వామి కమిటీ వారు పలుచోట్ల అన్నదాన కార్యక్రమాలు నిర్వహించారు.

**అయ్యప్ప దేవాలయంలో...**
అయ్యప్ప జన్మదిన వేడుకలను పురస్కరించుకొని అయ్యప్ప స్వామి దేవాలయంలో మణికంఠ భక్త బృందం చే పూజా కార్యక్రమాలు నిర్వహించి అన్నదానం ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా మాజీ సర్పంచ్ ఎర్నేని బాబు పాల్గొని అన్నదాన కార్యక్రమాన్ని ప్రారంభించారు. దేవాలయ కార్యదర్శి చల్లా రామ్మూర్తి, ఉపాధ్యక్షులు బొలిశెట్టి కృష్ణయ్య, డైరెక్టర్ ఈదులపురం శీను, మణికంఠ భక్త బృంద%శీ% సభ్యులు రావెళ్ల కృష్ణారావు చౌదరి, తూముల శివప్రసాద్, కంది బండ మోహన్ , మల్లెల రామయ్య, బరాడి రాము, తమ్ముడు వెంకట అవతారం, కందికొండ అజయ్, కాళ్ల నాగరాజు , కొల్లూరు మహా లక్ష్మయ్య, సైదాచారి , నవీన్, వేదాద్రి, రమేష్ , గురుస్వాముల పాల్గొన్నారు..

**మణికంఠ స్టోర్స్ ఆధ్వర్యంలో...**
కోదాడ పట్టణంలోని కూరగాయల మార్కెట్ ఎదురుగా ఉన్న శ్రీ మణికంఠ స్టోర్స్ ఆధ్వర్యంలో అయ్యప్ప స్వామి పుట్టినరోజు సందర్భంగా అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. జరిగింది. ఈ కార్యక్రమా నికి ముఖ్యఅతిథిగా కోదాడ మున్సిపాలిటీ చైర్ పర్సన్ ప్రమీల రమేష్ పాల్గొని అన్నదాన కార్యక్రమాన్ని ప్రారంభించారు. అదేవిధంగా కోదాడ టౌన్ ఎస్సై శ్రీకాంత్ గౌడ్, కానిస్టేబుల్ హుస్సేన్ గౌడ్, అయ్యప్ప స్వామి వారికి పూజా కార్యక్రమాలు నిర్వహించి, భక్తులకు తీర్థప్రసాదాలు అందజేశారు. శ్రీ మణికంఠ స్టోర్ ప్రోపరేటర్ అరవపల్లి మనీ నాగేందర్ మాట్లాడుతూ, గత కొన్ని సంవత్సరాల నుండి అయ్యప్ప స్వామి పుట్టినరోజు సందర్భంగా అన్నదాన కార్యక్రమం నిర్వహిస్తున్నానని తెలియజేశారు.

**అఖిల భారత అయ్యప్ప స్వామి దీక్ష ప్రసార సమితి ఆధ్వర్యంలో...**



కోదాడ పట్టణంలోని గవర్నమెంట్ హాస్పటల్ ఎదురుగా అయ్యప్ప స్వామి పుట్టినరోజు సందర్భంగా అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిలు గా కోదాడ మున్సిపాలిటీ చైర్ పర్సన్ ప్రమీల రమేష్, వైస్ చైర్మన్ కందుల కోటేశ్వరరావు, వార్డు కౌన్సిలర్ కోళ్ల కోటిరెడ్డి పాల్గొని అన్నదాన కార్యక్రమాన్ని ప్రారంభించారు. కోదాడ పట్టణ అధ్యక్షుడు నాగరాజు మాట్లాడుతూ, అయ్యప్ప స్వామి పుట్టినరోజు సందర్భంగా దేవాలయంలో పూజ కార్యక్రమం నిర్వహించి, అన్నదాన కార్యక్రమం నిర్వహించినట్లుగా తెలిపారు..

# రెడ్డిపాలెంలో ఘనంగా శ్రీ అద్భుత వెంకటేశ్వర స్వామి తిరు కళ్యాణ మహోత్సవం..

**- హాజరైన జడ్పిటిసి కామిరెడ్డి శ్రీలత..**

**బూర్గంపహాడ్ మార్చి 25 (జనంసాక్షి):**
భద్రాద్రి కొత్తగూడెం జిల్లా, బూర్గంపహాడ్ మండలం నాగినేనిప్రోలు రెడ్డిపాలెం గ్రామంలో వేంచేసి ఉన్న శ్రీ శ్రీ శ్రీ అద్భుత వెంకటేశ్వర స్వామి వారి తిరు కళ్యాణ మహోత్సవం ఆలయ కమిటీ ఆధ్వర్యంలో సోమవారం ఘనంగా నిర్వహించారు. ప్రతి సంవత్సరం హోలీ పండుగ రోజు నిర్వహించే స్వామివారి తిరు కళ్యాణ మహోత్సవమును వేదమంత్రాలు, మంగళ వాయిద్యాలు, అశేష భక్తజనం నడుమ వేద పండితులు ఘనంగా నిర్వహించారు. కళ్యాణానికి స్థానిక జడ్పిటిసి కామిరెడ్డి శ్రీలత హాజరై స్వామి వారి దర్శనానంతరం ఆలయ పూజారులు తీర్థ ప్రసాదాలు అందజేశారు. స్వామి వారి కల్యాణాన్ని తిలకించడానికి భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని స్వామివారి కృపకు పాత్రులు అయ్యారు. ముందుగా స్వామి వారిని దర్శించుకొని తీర్థ ప్రసాదాలు స్వీకరించారు. అనంతరం ఆలయ కమిటీ వారు ఏర్పాటుచేసిన అన్నదాన కార్యక్రమంలో భక్తులు పాల్గొని అన్నప్రసాదాన్ని స్వీకరించారు.






**- ఇరవెండి గ్రామంలో శ్రీవారి తిరు కళ్యాణ మహోత్సవం..**
బూర్గంపహడ్ మండలం ఇరవెండి గ్రామంలో వేంచేసి ఉన్న శ్రీశ్రీశ్రీ సంతాన వేణుగోపాల స్వామి ఆలయంలో శ్రీవారి తిరు కళ్యాణ మహోత్సవం వైభవంగా నిర్వహించారు. కార్యక్రమంలో జడ్పిటిసి కామిరెడ్డి శ్రీలత పాల్గొని ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ప్రజలంతా సుఖ సంతోషాలతో ఆయురారోగ్యాలతో ఉండాలని మనస్ఫూర్తిగా కోరుకున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో సొసైటీ చైర్మన్ బిక్కసాని శ్రీనివాసరావు, బిఆర్ఎస్ మండల వర్కింగ్ ప్రెసిడెంట్ జలగం జగదీష్, మాజీ ఎంపీపీ కైపు రోశిరెడ్డి స్వరూప దంపతులు, మాజీ ఎంపీటీసీ వల్లూరిపల్లి వంశీకృష్ణ రేణుక దంపతులు, జలగం చంద్రశేఖర్ కళ్యాణి దంపతులు, సీనియర్ జర్నలిస్ట్ తాళ్లూరి శ్రీహరి బాబు తదితరులు పాల్గొన్నారు.



## ఘనంగా హోలీ వేడుకలు..

**కోదాడ,మార్చి 25 (జనంసాక్షి):**
కోదాడ పట్టణంలోని శ్రీమన్నారాయణ కాలనీలో సోమవారం హోలీ వేడుకలను బాలబాలికలు ఉత్సాహంగా జరుపు కున్నారు. పట్టణంలో ఏ వీధిలో చూసినా హోలీ వేడుకలు కనువిందు చేశాయి. చిన్నారులు, యవతీ యువకులు, పెద్దలు రంగుల్లో మునిగి తేలారు. పలుచోట్ల హోలీ సందర్భంగా కామదహనం నిర్వహించారు. చిన్నాపెద్దా కలిసి ఆడిపాడుతూ.. రంగులు పూసుకుంటూ సందడి చేశారు.

## జిల్లా పోలీస్ క్యాంప్ కార్యాలయంలో ఘనంగా హోలీ సంబరాలు



**నల్గొండటౌన్, మార్చి 25(జనంసాక్షి):**
నల్గొండ జిల్లా పోలీస్ క్యాంప్ కార్యాలయంలో ఘనంగా హోలీ వేడుకలు అత్యంత వైభవంగా జరిగాయి. ఈ కార్యక్రమంలో జిల్లా ఎస్పీ, అడిషనల్ ఎస్పి,డిఎస్పి, సీఐ కుటుంబ సభ్యులతో హోలీ వేడుకలలో పాల్గొన్నారు.

## శాసనమండలి క్యాంపు కార్యాలయంలో ఘనంగా హోలీ వేడుకలు



నల్గొండటౌన్, మార్చి 25(జనంసాక్షి) నల్గొండ క్యాంపు కార్యాలయంలో హోలీ పండుగ వేడుకలు ఘనంగా జరిగాయి. తెలంగాణ శాసన మండలి చైర్మన్ గుత్తా సుఖేందర్ రెడ్డికు పలువురు నేతలు హోలీ పండుగ శుభాకాంక్షలు తెలిపారు.

## కాంగ్రెస్ పార్టీతోనే దళిత, బహుజనులకు న్యాయం

**- మంద కృష్ణ బిజెపికి మద్దతిచ్చి కాంగ్రెస్ ను సీట్లు అడగటం తగదు**

**- జిల్లా మహిళా కాంగ్రెస్ కార్యదర్శి బోడ దివ్య..**

**బూర్గంపహాడ్ మార్చి 25 (జనంసాక్షి)**
భద్రాద్రి కొత్తగూడెం జిల్లా:- కాంగ్రెస్ పార్టీ తోనే దళితబహుజనులకు న్యాయం జరుగుతందని కాంగ్రెస్ పార్టీ జిల్లా మహిళా కార్యదర్శి బోడ దివ్య అన్నారు. మండలం కృష్ణ సాగర్ గ్రామంలో మహిళ ముఖ్య కార్యకర్తల సమావేశం నిర్వహించిన సందర్భంగా దివ్య మాట్లాడుతూ రాష్ట్రంలోని పెద్దపల్లి, నాగర్ కర్నూల్ ఎంపి స్థానాలను మాలలకు కేటాయించినందుకు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కి కృతజ్ఞతలు తెలిపారు. మాలలు మొదటినుంచి కాంగ్రెస్ పార్టీ వెన్నంటే ఉన్నారని ఈనేపథ్యంలో దళిత గిరిజన బలహీనవర్గాలకు వారికి కార్పొరేషన్లు ఏర్పాటు చేసి అబివృద్ధి చేస్తున్నారని అన్నారు. ఈ పార్లమెంట్ ఎన్నికల్లో మూడు ఎస్సీరిజర్వు స్థానాలు ఉంటే బిఆర్ఎస్, బిజెపిలు మాలలకు ఒక్కసీటు కేటాయించలేదని, కేవలం కాంగ్రెస్ పార్టీ ఇద్దరికి అవకాశం ఇచ్చిందన్నారు. ఎమ్మార్పీఎస్ అధ్యక్షులు మందకృష్ణ మాదిగ బిజెపికి మద్దతిస్తూ కాంగ్రెస్ పార్టీని సీట్లు అడగటం హాస్యాస్పదం అన్నారు. వెంకటస్వామి, మల్లు రవి కుటుంబాల మీద విమర్శలు చేయడాన్ని ఖండిస్తున్నామన్నారు. మనువాదుల చేతిలో మందకృష్ణ కీలుబొమ్మ అయ్యారన్నారు. దళిత ప్రజానీకం మందకృష్ణ, బిజెపి నిజస్వరూపం గ్రహించాలని కోరారు. ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనారిటీల అభివృద్ధి కాంగ్రెస్ పార్టీతోనే సాధ్యమని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో చిన్నక్క, అనసూర్య, సామ్రాజ్యం, చంద్రకళ, రాణి, జ్యోతి, జేసింత, మాధవి, వై మేరీ, రాజమ్మ, దివ్య, మరియమ్మ తదితరులు పాల్గొన్నారు.



## వైభవంగా జరిగిన తిరుపతమ్మ కళ్యాణ మహోత్సవం

**నేరేడుచర్ల (జనంసాక్షి):**
నేరేడుచర్ల మండలం దాచారం గ్రామంలో సోమవారం శ్రీ గోపయ్య సమేత శ్రీ తిరుపతమ్మ అమ్మవార్ల కళ్యాణ మహోత్సవాన్ని అత్యంత వైభవంగా, వేదమంత్రాలు మేళతాళాలతో నిర్వహించారు.వేద పండితులు కొంకపాక రాధాకృష్ణమూర్తి, కిషోర్ శర్మల ఆధ్వర్యంలో కళ్యాణ మహోత్సవం సందర్భంగా మంగళ,సుప్రభాత, విఘ్నేశ్వర పూజ, నూతన వస్త్రాలంకరణ,శాంతి కళ్యాణం నీరాజన మంత్రపుష్పములు,తీర్థ ప్రసాద వినియోగాలను నిర్వహించారు. అనంతరం అన్నదాన కార్యక్రమం జరిగింది.గ్రామంలో వీధి వీధిన అమ్మవారి ఊరేగింపు చేశారు.కార్యక్రమంలో భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని కళ్యాణ మహోత్సవాన్ని తిలకించారు.



## ఘనంగా నీలకంఠ రామస్వామి రథోత్సవం



**మర్రిగూడ, మార్చి 25, జనం సాక్షి:**
మర్రిగూడ మండలంలోని చర్లగూడెం (శివన్నగూడ) గ్రామంలో గల శ్రీ నీలకంఠ రామస్వామి రథోత్సవం సోమవారం కన్నుల పండుగగా జరిగినది, స్వామివారి రథోత్సవమును అందమైన పూలమాలతో అలంకరించి ఈ కార్యక్రమం నిర్వహించారు, పెద్ద సంఖ్యలో ప్రజలు పాల్గొని స్వామివారిని దర్శించుకున్నారు, ఈ కార్యక్రమంలో ఆలయ చైర్మన్ రాపోలు యాదగిరి కాంగ్రెస్ మండల పార్టీ అధ్యక్షుడు రాందాస్ శీను, వెన్నమనేని రవీంద్రరావు, వెంకటంపేట బాలయ్య, ఆలయ కమిటీ నెంబర్లు మంచుకొండ వెంకటేశ్వర్లు, వల్ల భాస్కర్ గౌడ్, ఏర్కలి యాదయ్య గౌడ్, రంగన్న వెన్నమనేని పాపారావు, జమ్మల వెంకటయ్య, సత్తిరెడ్డి, రాములు గౌడ్, పెరుమల చంద్రయ్య, మోర నరసింహ,మాధ గోని శ్రీనివాస్ గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

## హోలీ వేడుకల్లో పాల్గొన్న జడ్పిటిసి సలహాదారు పసునూరి యుగేందర్ రెడ్డి



**కొండమల్లేపల్లి మార్చి 25 జనంసాక్షి :**
కొండమల్లేపల్లి మండల కేంద్రంలో సోమవారం జడ్పిటిసి సలహాదారు పసునూరి యుగేందర్ ఆధ్వర్యంలో హోలీ సంబరాలు ఘనంగా జరిగాయి పట్టణంలోని పలువురు ప్రముఖులు ప్రజాప్రతినిధులు యువకులు పెద్ద ఎత్తున జడ్పిటిసి సలహాదారు పసునూరి యుగేందర్ రెడ్డి తో కలిసి ఒకరిపై ఒకరు రంగులు చల్లుకుంటూ హోలీ శుభాకాంక్షలు తెలుపుకున్నారు అనంతరం పసునూరి యుగేందర్ రెడ్డి హోలీ వేడుకల్లో పాల్గొని మండల ప్రజలందరికీ హోలీ శుభాకాంక్షలు తెలిపారు కొండమల్లేపల్లి పట్టణంతోపాటు మండలం కేంద్రంలోని పలు గ్రామాలలో చిన్నా పెద్ద తేడా లేకుండా హోలీ వేడుకలను ఘనంగా జరుపుకొన్నారు రంగులు పూసుకొని కేరింతలు కొట్టారు యువత డ్యాన్స్ చేస్తూ ఉత్సాహంగా గడిపారు కొన్ని గ్రామాలలో మహిళలు యువకులు యువకులు సామూహికంగా హోలీ వేడుకలు నిర్వహించారు హోలీ సంబురాల్లో పాల్గొని ప్రజల్లో ఉత్సాహం నింపారు ఈ కార్యక్రమంలో మాడుగుల యాదగిరి, సుదర్శన్ రెడ్డి, కర్నాటి శ్రీనివాస్, ముత్తయ్య, ఉట్కూరి శ్రీనివాస్ రెడ్డి పట్టణ ప్రముఖులు యువకులు తదితరులు పాల్గొన్నారు.



## హెూలీ వేడుకల్లో పాల్గొన్న పటేల్ రమేష్ రెడ్డి

**సూర్యాపేట ప్రతినిధి(జనంసాక్షి):**
హెూలీ వేడుకల్లో తెలంగాణ పర్యాటక అభివృద్ధి కార్పొరేషన్ చైర్మన్, టీపీసీసీ ప్రధాన కార్యదర్శి పటేల్ రమేష్ రెడ్డి పాల్గొన్నారు.సోమవారం జిల్లా కేంద్రంలోని ఆయన నివాసంలో సూర్యాపేట నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ముఖ్య నాయకులు, కార్యకర్తలు, అభిమానులు, అన్నివర్గాల ప్రజలతో హెూలీ వేడుకలు ఘనంగా నిర్వహించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సప్తవర్ణాల సంబురం రంగుల పండుగ హెూలీ అని అన్నారు.ప్రతి ఒక్కరి జీవితంలో ఆనందం వెల్లివిరియాలని ఆకాంక్షించారు.ఆనందకేళి రంగుల హెూలీ అందరి జీవితాల్లో సంతోషాలు నింపాలని కోరుకుంటూ హెూలీ శుభాకాంక్షలు తెలిపారు.



## ఘనంగా హెూలీ వేడుకలు..

చింతపల్లి మార్చి 25(జనం సాక్షి)
చింతపల్లి మండలం కేంద్రంలో ఆదివారం రాత్రి కామ దహనం చేశారు.సోమవారం హెూలీ పండుగ సంబరాలను యువకులు, చిన్నారులు ఒకరినొకరు రంగులు వేసుకుని సంబరాలు ఘనంగా నిర్వహించుకున్నారు. సోమవారం సైతం అయినా గ్రామాలలో హెూలీ పండుగ జరుపుకున్నారు. ఈ కార్యక్రమంలో చింతపల్లి ఎస్ ఐ,గ్రామ యువకులు నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా అయ్యప్ప స్వామి పుట్టినరోజు వేడుకలు

నేరేడుచర్ల (జనంసాక్షి):



నేరేడుచర్ల మున్సిపాలిటీ పరిధిలోని రామాలయం దగ్గర ఉన్న అయ్యప్ప స్వామి పీఠం దగ్గర సోమవారంఅయ్యప్ప స్వామి పుట్టినరోజు సందర్భంగా అంగరంగ వైభవంగా ఐల శీను, గురు స్వాములు చిట్యాల శ్రీను, అలిశెట్టి శ్రీను ఆధ్వర్యంలో ప్రత్యేకంగా పంచా మృతాభిషేకాలు నిర్వహించారు.అనంతరం అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. భక్తులు అయ్యప్ప స్వామిని దర్శించుకొని తీర్థ ప్రసాదాలు స్వీకరించారు. ఈ కార్యక్రమంలో ఆర్ఎంపీ నాగరాజు,ఉప్పాడ మోహన్ రెడ్డి, యారవ సురేష్,వజ్రం సత్యనారాయణ, రాజు, సుక్కి ,దుర్గారావు, సురేందర్ ,అమర్నాథ్ ,పెద్దిరాజు,వంశీ ,సతీష్, వీర్ రెడ్డి, సాయి,తదితరులు పాల్గొన్నారు.

## షిలోహు మినిస్ట్రీస్ ఆధ్వర్యంలో 15 బోరింగ్ పంపులు ఏర్పాటు - రూ 7.50 లక్షలతో పనులు ప్రారంభం



**బూర్గంపహాడ్ మార్చి 25 (జనంసాక్షి):** భద్రాద్రి కొత్తగూడెం జిల్లా, బూర్గం పహాడ్ మండల కేంద్రంలో షిలోహు మినిస్ట్రీస్ హైదరాబాద్ ఆధ్వర్యంలో సోమవారం బోరింగ్ పంపుల ఏర్పాటు పనులను షిలోహు మినిస్ట్రీస్ వ్యవస్థాపకులు పాస్టర్ మోజెస్ ములక ప్రారంభించారు. ఏజెన్సీ ప్రాంతాల ప్రార్ధనా మందిరాల్లో నీటి వసతి నిమిత్తం 15 బోరింగ్ పంపులు ఏర్పాటు చేస్తున్నట్లు ఆయన తెలిపారు. ప్రార్థన మందిరాలతోపాటు ఆయా కాలనీలలో వారికి నీటి సమస్యను తీర్చాలని 15 బోరింగ్ పంపులు ఏర్పాటుకు రూ.7.50 లక్షలు కేటాయించినట్లు తెలిపారు. ఏజెన్సీ ప్రాంతాలైన కుక్కునూరు, వేలేరుపాడు, విఆర్ పురం, కూనవరం, ఎటపాక, పినపాక, అశ్వాపురం, కరక గూడెం, బూర్గంపహాడ్ తదితర ప్రాంతాలలో ఈ బోరింగ్ పంపులు ఏర్పాటుతో పాటు పలు సేవా కార్యక్రమాలను నిర్వహించేందుకు ప్రణాళికలు సిద్ధం చేసినట్లు ఆయన తెలిపారు. ఈ కార్యక్ర మంలో షిలోహు మినిస్ట్రీస్ హైదరాబాదు బృందం సభ్యులు బ్రదర్ చింతల ప్రవీణ్ కుమార్, బ్రదర్ స్టీవ్ ఎలియట్ ములక, బ్రదర్ షాలోమ్ రాజు, భద్రాచలం బూర్గం పహాడ్ పాస్టర్లు మోతుకూరి, సైమన్, డి పెద్దా రావు, టి. మహిమ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

## జిల్లావ్యాప్తంగా ఉపాధ్యాయ మిత్రులకు, సమస్త ప్రజానీకానికి టీఎస్యూటీఎఫ్ నల్గొండ జిల్లా కమిటీ పక్షాన హెూలీ శుభాకాంక్షలు

**నల్గొండ ప్రతినిధి మార్చి 25 (జనంసాక్షి):**



సప్తవర్ణ శోభితమైన ప్రకృతిలో అందరూ సమానమన్న భావనతో, అపరిమితమైన ప్రకృతి సంపదలు గాలి, నీరు ,ఎండ అందరికీ సమానంగా తరతమ భేదాలు లేకుండా అందిస్తున్న విషయం మనందరి తెలిసిందే, అదే విధంగా సమాజంలో అందరికీ సమాన అవకాశాలు దొరికి, అందరూ ఎదిగి ఈ సమాజ అభివృద్ధికి తోడ్పడాలని, అభ్యుదయంతో ,ప్రగతిశీల భావనలతో తమ జీవితాలను కొనసాగించాలని, హెూలీ సందర్భంగా ప్రకృతి మనకు అందించే నిజమైన సందేశం అని ఈ సందర్భంగా తెలియజేశారు.ఈ కార్యక్రమంలో టిఎస్ యుటిఎఫ్ రాష్ట్ర కార్యదర్శి ఎం రాజశేఖర్ రెడ్డి నల్లగొండ జిల్లా అధ్యక్షులు ఎడ్ల సైదులు, ప్రధాన కార్యదర్శి పెరుమాళ్ళ వెంకటేశం, కోశాధికారి నర్రా శేఖర్ రెడ్డి జిల్లా కార్యదర్శులు గేర నరసింహ, నలపరాజు వెంకన్న, ఆడిట్ కన్వీనర్ మురళయ్య, యరనాగుల సైదులు మరియు రాఫెల్, సిహెచ్.సైదులు, కొమ్రరాజు సైదులు లక్ష్మీనారాయణ, రాజశేఖర్, రవీందర్, వెంకట్ రెడ్డి, రాజశేఖర్ రెడ్డి, రవీందర్, శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

## పేదలకు సాయం చేయడంలోనే నిజమైన ఆనందం

**ప్రాణిక్ హీలింగ్ ఫౌండేషన్ సభ్యులు షేక్ సోందుపాషా - పేద ముస్లింలకు 10 క్వింటాల బియ్యం పంపిణీ**

కరకగూడెం,(జనంసాక్షి):



సమాజంలోని పేదలకు సాయం చేయడంలోనే నిజమైన ఆనందం దాగి ఉంటుందని 'ప్రాణిక్ హీలింగ్ ఫౌండేషన్ ఆఫ్ సికింద్రాబాద్' సభ్యులు,కరకగూడెం గ్రామీణ వైద్యులు షేక్ సోందుపాషా పేర్కొన్నారు.ఈ మేరకు ఆయన సోమవారం రంజాన్ పండుగను పురస్కరించుకుని మండల కేంద్రంలో మండలంలోని పలు గ్రామాలకు చెందిన 50 పేద ముస్లిం కుటుంబాలకు 20కేజీల చొప్పున 10 క్వింటాల బియ్యం పంపిణీ చేశారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. ప్రతి ఒక్కరూ రంజాన్ పండుగను సంతోషంగా జరుపుకోవాలనే ఉద్దేశంతో ప్రతి సంవత్సరం లాగానే ఈ ఏడాది కూడా ట్రస్ట్ తరుపున పేదలకు సాయం అందించామని పేర్కొన్నారు.అంతేకాకుండా అభాగ్యులకు ఎల్లప్పుడూ ప్రతీ ఒక్కరూ అండగా ఉండాలని,ఆపదలో ఉన్న ప్రతీ ఒక్కరిని ఎదో రూపంలో ఆదుకొని ముందుకు సాగాలని సూచించారు.అలాగే సేవాగుణంను అలవర్చుకోవాలి పిలుపునిచ్చారు. రానున్న రోజుల్లో ఏజెన్సీ ప్రాంతాల్లో ప్రాణిక్ హీలింగ్ ఫౌండేషన్ సేవలు విస్తృతం చేస్తామన్నారు.అదేవిధంగా పేదలకు ఎల్లప్పుడూ సాయపడడమే తమ ఫౌండేషన్ ముఖ్య ఉద్దేశ్యమని తెలియజేసారు.ఈ కార్యక్రమంలో ఫౌండేషన్ సభ్యులు,గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

## సీనియర్ పాత్రికేయులు మందపాటి జగన్నాథ రాజు మృతి..

**- సందర్శించి సంతాపం తెలిపిన సిపిఐ నాయకులు**



**మణుగూరు, మార్చి 25 (జనంసాక్షి):** మణుగూరు మండల సీనియర్ పత్రికా విలేకరి మందపాటి జగన్నాధ రాజు అనారోగ్యంతో మృతి చెందారు.మరణవార్త తెలియగానే సిపిఐ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు బి అయోధ్య, సిపిఐ మణుగూరు పట్టణ కార్యదర్శి దుర్గ్యాల సుధాకర్ హాజరై పూలమాలవేసి ఘనంగా నివాళులర్పించారు.కుటుంబ సభ్యులను ఓదార్చారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ... మణుగూరులో సీనియర్ జర్నలిస్టుగా అనేక అంశాలపై వార్తలు రాసేవారని అతి చిన్న వయసులో వారు మరణించడం బాధాకరమని వారు ఎక్కడున్నా వారి ఆత్మకు శాంతి చేకూరాలని వారు భగవంతుని ప్రార్థిస్తున్నాను అని అన్నారు. సిపిఐ నాయకులు పట్టణ ప్రముఖులు జర్నలిస్టులు తదితరులు సంతాపం తెలిపారు.



## టీఎన్జీవోస్ ఆధ్వర్యంలో ఘనంగా హెూలీ వేడుకలు

**సూర్యాపేట ప్రతినిధి(జనంసాక్షి):**
టీఎన్జీవోస్ జిల్లా కమిటీ ఆధ్వర్యంలో సోమవారం హెూలీ వేడుకలను ఘనంగా నిర్వహించారు.ఈ సందర్భంగా ఆ సంఘ జిల్లా కార్యదర్శి దున్న శ్యామ్, టీజీఓస్ కార్యదర్శి డాక్టర్ బట్టు గోపి ఏఎస్పీ నాగేశ్వర రావును కలిసి హెూలీ పండుగ శుభాకాంక్షలు తెలిపారు.జిల్లా అడిషనల్ ఎస్పీ నాగేశ్వరావు మాట్లాడుతూ ప్రజలకు, అధికారులకు, ఉద్యోగులకు హెూలీ పండుగ శుభాకాంక్షలు తెలిపారు.అందరి జీవితాల్లో ఆనందాన్ని తీసుకురావాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో టీజీఓ జిల్లా నాయకులు దర్శనం మల్లేశం, మాడిపడగ సైదులు, కె.శేఖర్, కోట్ల కళ్యాణ్, శ్రవణ్ కుమార్, స్వామి, జీవన్ చంద్ర, జానకిరామ్ తదితరులు పాల్గొన్నారు.

## అంగరంగ వైభవంగా రాధా కృష్ణుల కళ్యాణం



మణుగూరు, మార్చి 25 (జనంసాక్షి): మణుగూరు మండలం రామానుజవరం లో సంతాన వేణుగోపాల స్వామి ఆలయంలో రుక్మిణి సత్యభామ సమేత సంతాన వేణుగోపాల స్వామి వారి కళ్యాణం అంగరంగ వైభవంగా నిర్వహించారు. ఈ కళ్యాణ మహెూత్సవానికి స్వామి వారికీ పట్టు వస్త్రాలు, ప్రసాదాలను మణుగూరు మండల తహసిల్దార్ రాఘవరెడ్డి సమర్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.... ముందుగా మణుగూరు మండల ప్రజలందరికీ హెూలీ శుభాకాంక్షలు తెలిపారు. హెూలీ రంగుల పండగే కాదు రాధాకృష్ణ ల శాశ్వత ప్రేమ గుర్తుగా రాధాకృష్ణ కళ్యాణం జరుపుకుంటారు. ఈ కళ్యాణానికి ఒక ప్రత్యేకత సంతరించుకుంది సంతానం లేని దంపతులు ఈ కళ్యాణం జరిపిస్తే సంతానం కలుగుతుందని పురాణాలు చెబుతున్నాయి. హిరణ్యకశివు పై విష్ణువు సాధించిన విజయాన్ని గుర్తుగా జరుపుకుంటారు. ఇది చెడుపై మంచి సాధించిన విజయాన్ని సూచిస్తుందనీ అన్నారు. ఈ కార్యక్రమంలో తహసిల్దార్ రాఘవరెడ్డి గ్రామ ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

## బీసీ హాస్టళ్ల మరమ్మతులకు నిధులు విడుదల చేయాలి

**నేరేడుచర్ల (జనంసాక్షి):**



రాష్ట్ర వ్యాప్తంగా ఉన్న సుమారు 400 ప్రభుత్వ బీసీ హాస్టళ్ల మరమ్మత్తులకై 20 కోట్ల రూపాయల నిధులు విడుదల చేయాలని బీసీ హక్కుల సాధన సమితి తెలంగాణ రాష్ట్ర ఉపాధ్యక్షుడు ధూళిపాళ ధనుంజయ నాయుడు బీసీ సంక్షేమ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ ను కోరారు.సోమవారం ఆయన నేరేడుచర్ల లో విలేకరులతో మాట్లాడుతూ గత ప్రభుత్వం పది సంవత్సరాలు అధికారంలో కొనసాగి బీసీ హాస్టళ్ల మరమ్మత్తులకు ఒక్క నయా పైసా కూడా కేటాయించలేదన్నారు. రాష్ట్రంలో దాదాపు అన్ని హాస్టల్స్ శిథిలావస్థకు చేరుకున్నాయని, మరుగుదొడ్లు, స్నానపు గదులు, మంచినీటి సమస్య తీవ్ర గా ఉందన్నారు. తక్షణమే నిధులు మంజూరు చేసి విద్యా సంవత్సరం ప్రారంభం లోపు పనులు పూర్తి చేయాలని కోరారు.

# యునైటెడ్ లెఫ్ట్ ప్యానెల్ విజయం బిజెపికి చెంప దెబ్బ..

ఖమ్మంటౌన్,మార్చి25(జనంసాక్షి)

దేశ రాజధాని న్యూఢిల్లీలో ఉన్న ప్రతిష్టాత్మక యూనివర్సిటీ జవహర్ లాల్ నెహ్రూ యూనివర్సిటీ లో యునైటెడ్ లెఫ్ట్ ప్యానెల్ విజయం సాధించడం పట్ల ప్రగతిశీల ప్రజాస్వామ్య విద్యార్థి సంఘం, ఖమ్మం జిల్లా కమిటీ హర్షాన్ని వ్యక్తం చేస్తుంది. మతోన్మాద, కార్పొరేట్ అనుకూల విధానాలు అవలంబిస్తున్న బిజెపికి, దానికి వత్తాసు పలుకుతున్న ఏబీవీపీ కి చంపపెట్టు. నకిలీ దేశభక్తి జాతీయత పేరుతో పచ్చి కార్పొరేట్ విధానాలను 10 సంవత్సరాల పాలనా కాలంలో బిజెపి పార్టీ అవలంబించింది. కార్పొరేట్ కంపెనీలకు 25 లక్షల కోట్ల రూపాయల రుణమాఫీ చేసి, పేద ప్రజలపై పనుల భారాన్ని మోపింది. నిత్యవసర సరుకుల ధరలను పెంచింది. దేశ ప్రజల జీవన ప్రమాణాలు తగ్గుతుంటే రామాలయం నిర్మాణం, భారీ విగ్రహాలను నెలకొల్పి ప్రజల మధ్య మతోన్మాదాన్ని, భావోద్వేగాలను రెచ్చగొట్టి వీరి విధానాలపై ఐక్యం కాకుండా కుట్రలు చేసింది. అంబానీ, ఆదాని కార్పొరేట్ కంపెనీలకు దేశ సహజ సంపదను కారు చౌకగా అప్పగించి వారితో ఎలక్ట్రోరల్ బాండ్ల పేరుతోని వేల కోట్ల రూపాయలను అప్పనంగా దండుకుంది. పంటకు మద్దతు ధర అడిగితే రైతులను కాల్చి చంపింది. నూతన జాతీయ విద్యా విధానం 2020 తో పేద విద్యార్థులకు విద్యను అందకుండా చేస్తుంది.కేంద్ర ప్రభుత్వం ఏబీవీపీ కుట్ర చేసి బీజేపీ మతోన్మాద, ఫాసిస్టు, కార్పొరేట్ అనుకూల విధానాలకు వ్యతిరేకంగా పోరాడుతున్న జే.ఎన్.యు విద్యార్థి నాయకులను అనేకమందిని అక్రమ కేసులు మోపి జైలుకు పంపింది. అనేకసార్లు ప్రగతిశీల,వామపక్ష విద్యార్థి సంఘాల నాయకుల పై భౌతిక దాడులు చేసింది. అయినా ఎక్కడా వెనుతిరగకుండా విద్యార్థులు పోరాడారు. ఆర్ఎస్ఎస్, మతోన్మాద బీజేపీ పన్నిన కుట్రలను ఎప్పటికప్పుడు తిప్పికొట్టారు. దేశవ్యాప్తంగా ప్రతిపక్ష నాయకులను అరెస్టు చేయడం, వచ్చే పార్లమెంటు ఎన్నికల్లో గెలవడానికి రాజ్యాంగబద్ధ సంస్థలైన ఐటీ, ఈడీ, ఎన్ఐఏ లను ప్రయోగించడం, ప్రతిపక్ష పార్టీల బ్యాంకు ఎకౌంట్ లను నిలిపివేయడం ద్వారా తన ఫాసిస్టు చర్యలను వేగవంతం చేస్తున్న కేంద్ర ప్రభుత్వానికి జే.ఎన్.యు విద్యార్థులు తమ ప్రతిష్టాత్మకమైన తీర్పు ద్వారా బిజెపికి చంపపెట్టు పెట్టారు. గెలిచిన యునైటెడ్ లెఫ్ట్ ప్యానెల్ కు అభినందనలు. రాబోయే పార్లమెంట్ ఎన్నికల్లో కూడా ఇదే స్ఫూర్తితో దేశవ్యాప్తంగా విద్యార్థులు బిజెపి పార్టీని ఓడించాలని వారు ఒక ప్రకటనలో పిలుపునిస్తున్నాము.



# కారేపల్లిలో హెూలీ సందడి

## రంగుల మయంగా పల్లెలు



కారేపల్లి, మార్చి 25(జనంసాక్షి) :

కారేపల్లి మండలంలో సోమవారం హోలీ వేడుక సందడిగా సాగింది. యువత రంగులు చల్లుకుంటూ రోడ్లపై కేరింతలు కొడుతూ, నృత్యాలు చేస్తూ జరుపుకున్నారు. మోటర్ సైకిళ్ల పై తిరుగుతూ తోటి మిత్రులకు రంగులు చల్లుతూ కోడి గ్రుడ్లు కొడుతూ యువత అనందోత్సవాలతో అల్లరి చేశారు. తండాల్లో హెూలీ వేడుకలలో మహిళలు ఉత్సవంగా పాల్గన్నారు. బంజారా మహిళలు సాంప్రదాయ నృత్యాలు చేస్తూ వరసైనా వారిని అటపట్టిస్తూ సరదా గా జరుపుకున్నారు. బీక్యాతండా వేడుకలో బీఆర్ఎస్ మండల మాజీ ప్రధాన కార్యదర్శి, భాగ్యనగర్‌తండాలో సోసైటీ డైరక్టర్ బానోత్ హిరాలాల్, కాంగ్రెస్ నాయకులు బోడా సెట్‌రాం పాల్గొని యువతను, మహిళలను ఉత్సహపరిచారు. బీసీ కాలనీ మహిళలు పెద్ద ఎత్తున కదిలి రంగులు చల్లుకుంటూ సంబురాలు జరిపారు. ప్రతి ఏడాది హెూలీ వేడుకను రెండు రోజులు చేస్తున్నారు. పంచాగం అనుసరించి సోమవారం చంద్రగ్రహణం ఉందంటూ కొన్ని గ్రామాల్లో ఆదివారంమే హెూలీ జరుపుకున్నారు. దేవుడి పెళ్ళిల్లు సైతం జరిపారు.

# ఘనంగా హెూలీ వేడుకను జరుపుకున్న స్విమ్మర్స్ అసోసియేషన్ సభ్యులు

మధిర ఆర్‌సి, మార్చి 25 (జనంసాక్షి)

మధిర పట్టణం లోని స్విమ్మర్స్ అసోసియేషన్ అధ్యక్షులు నరసింహారెడ్డి కమిటీ సభ్యులు ఆధ్వర్యంలో రంగుల కేలి హెూలీ పండుగను అంగరంగ వైభవంగా నిర్వహించుకున్నారు. ఈ సందర్భంగా కమిటీ సభ్యులు మాట్లాడుతూ.... హరివిల్లును నేలకు దించే కలర్ ఫుల్ పండుగ హెూలీ అని ఈ రంగుల పండుగలో మీ కలలు సాకారం చేసుకోవాలని చాలా ఆనందంతో ఇంద్రధనుస్సులోని రంగుల్లా నీ జీవితం వెలిగిపోవాలని కులమతాలకు అతీతంగా మన స్విమర్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో నిర్వహించే ప్రతి కార్యక్రమానికి ప్రతి ఒక్కరు వారి వారి సహాయ సహకారాలు అందిస్తున్నందుకు ప్రతి ఒక్కరికి కృతజ్ఞతలు అని ప్రతి ఒక్కరూ మనం నిర్వహించే కార్యక్రమాలు చురుగ్గా పాల్గొని కార్యక్రమాల విజయం చేయాలని తెలిపారు.పల్లపోతు ప్రసాదరావు, ఆదూరి అబ్రహం, గండూరి రాంబాబు, చల్లా సత్యనారాయణ, జింకల కోటేశ్వరరావు, హనుమ, వేముల నవీన్ కుమార్, బజాజ్ సాంబిరెడ్డి , శీలం శ్రీనివాసరెడ్డి, ఊట్కూరి భాస్కరరావు, రంగిశెట్టి శ్రీనివాసరావు, తూమురి రాజా, పున్నయ్య, ప్రసాద్ రావు, సతీష్, నవీన్ (టీచర్), కంచిపోగు ఆదాం, దారా సుధాకర్, ఇన్ స్టైల్ రాము, వట్టే సైదులు, %ంన% సుకూర్, మేడ గోపీనాథ్,పావులూరి వెంకటేశ్వరరావు, వెంకటకృష్ణ, చెరుకూరు శ్రీను, కొమ్మినేని సురేందర్, మాచర్ల శ్రీను, కేఎన్ఆర్ హానీఫ్, గొల్లపల్లి శ్రీను, వంగవీటి రాజు శేఖర్, కడెం వెంకటేశ్వరరావు, చింతల అప్పారావు, సముద్రాలు ఉపేందర్, శ్యామ్, బిజ్జాల రమేష్, అంకమరావు, మేకల ఉపేందర్, కొత్తూరు నరసింహ రావు, కొత్తూరు రమేష్,సర్వాన్, రాంభూపాల్ రెడ్డి, బండారు నాగరాజు, భాగ్య, శ్రీనివాసరావు, కైలా సురేష్ , సిహెచ్ మూర్తి,శ్రీను, శేఖర్ రెడ్డి ,జింకల రాజేశ్వరి,సుభద్ర, బిజ్జాల పద్మ, తనూజ, చెర్రీ, కౌశిక్, ఇంకా జూనియర్స్ స్విమ్మర్స్ తదితరులు ఈ పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేశారు.



# చింతకాని మండలంలో పెద్దపులి కలకలం

## చివరకు హైనా గా గుర్తించిన ఫారెస్ట్ అధికారులు

చింతకాని,మార్చి25 (జనంసాక్షి)

చింతకాని మండల పరిధిలోని వందనం గ్రామంలో మొక్కజొన్న పొలానికి నీళ్లు కడుతుండగా, వింతగా కనిపించిన జంతువుని చూసి పెద్దపులి అని భయపడిన స్థానిక రైతు షేక్ గాలి సాహెబ్, వెంటనే అప్రమత్తమై అటవీశాఖ అధికారులు, చింతకాని పోలీసులు సంఘటనా స్థలానికి చేరుకున్నారు. రైతు చెప్పిన ఆనవాళ్ళ ప్రకారం ఆ జీవి హైనా జాతికి చెందిన నక్కగా గుర్తించిన ఫారెస్ట్ సెక్షన్ అధికారి వేణుమాధవ్.

# నేడు ఉపాధీ హామీ తనిఖీ పై అంతర్గత సమావేశం

కారేపల్లి, మార్చి 25(జనంసాక్షి):

జాతీయ ఉపాధీ హామీ పథకం సామాజిక తనిఖి పై 26వ తేది మంగళవారం అంతర్గత విచారణ సమావేశం నిర్వహిస్తున్న ఇంచార్జీ ఎంపీడీవో పర్వీన్ కైసర్ తెలిపారు. పార్లమెంట్ ఎన్నికల నోటిఫికేషన్ వెలువడటంతో 15వ విడుత సామాజిక తనిఖీపై ఎంపీడీవో కార్యాలయంలో ఇన్నర్ ఫోరం జరపటానికి ఉన్నతాధికారులు అదేశించినట్లు ఆమె తెలిపారు. కారేపల్లి మండలంలోని 41 గ్రామపంచాయతీలలో జాతీయ ఉపాధీ హామీ పథకంలో 2022-23 ఆర్థిక సంవత్సరంలో చేపట్టిన పనులను మార్చి 13వ తేది నుండి 25వ తేది వరకు అధికారులు తనిఖీ చేసి నివేదికలను తయారు చేశారు. దీనిపై ఓపెన్ ఫోరం నిర్వహించాల్సి ఉండగా ఎన్నికల దృష్ట్యా దానిని ఇన్నర్ ఫోరంగా మార్చారు.





## కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో

# ఘనంగా హెూలీ సంబరాలు



మధిర ఆర్‌సి, మార్చి 25 (జనంసాక్షి)

మధిర కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో మధిర మండల ఎస్టీ సెల్ అధ్యక్షుడు బాణావత్ వెంకటరమణ నాయక్ సీనియర్ కాంగ్రెస్ నాయకులు బాలునాయక్ ఆధ్వర్యంలో హెూలీ సంబరాలను కాంగ్రెస్ పార్టీ నాయకులు ఘనంగా నిర్వహించారు. రంగులు చల్లుకొని స్వీట్లు పంచిపెట్టారు.ఈ సందర్భంగా మధిర మున్సిపాలిటీ కౌన్సిలర్ కోన ధని కుమార్ మాట్లాడుతూకొత్త ప్రభుత్వం ముఖ్యమంత్రి ఏనుమల రేవంత్ రెడ్డి ఉపముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్క ఆధ్వర్యంలో రాష్ట్రంలో అనుసరిస్తున్న ప్రజా పాలనలో అటు సంక్షేమం, ఇటు అభివృద్ధి ఫలాలు అందరి కుటుంబాల్లో సప్త వర్ణ రంగుల శోభను నింపుతాయని అన్నారు. కుల, మతాలకు అతీతంగా అన్ని వర్గాల ప్రజల సమైక్యతను చాటిచెప్పే ఈ హెూలీ పండుగ దేశమంతటా కొత్త మార్పుకు శ్రీకారం చుడుతుందన్నారు. ప్రజల ఆశలు, ఆకాంక్షలకు అనుగుణంగా త్వరలోనే దేశంలో అన్ని వర్గాలకు న్యాయం చేకూర్చే కొత్త ప్రజాస్వామ్య వాతావరణం వెల్లివిరిస్తుందని ఆయన అన్నారు.ఈ కార్యక్రమంలో బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు చావా వేణు, మున్సిపాలిటీ కౌన్సిలర్ మునుగోటి వెంకటేశ్వరరావు, సోషల్ మీడియా కోఆర్డినేటర్ షేక్ జహంగీర్, కాంగ్రెస్ పార్టీ నాయకులు పారుపల్లి విజయ్ కుమార్, దేవి శెట్టి రంగారావు, తన్నీరు రామకృష్ణ, డివిజన్ కమిటీ అధ్యక్షులు బొల్లెద్దు రాజేంద్ర, కోట నాగరాజు, ఆది మూలం శ్రీనివాసరావు, అక్కినపల్లి నాగేశ్వరరావు, కోన నరసింహారావు, బాణావతి తేజ, దూదేకుల జానీ, నాగేశ్వరరావు మొదలగు వారు పాల్గొన్నారు.

# భక్తిశ్రద్ధలతో అయ్యప్ప స్వామి జన్మదిన వేడుకలు

కల్లూరు, మార్చి 25 (జనం సాక్షి)

హరిహర సుతుడు శ్రీ శబరిమల అయ్యప్ప స్వామి జన్మ దిన వేడుకలను కల్లూరు అయ్యప్పభక్త బృందం  గురు స్వామి కోనందల్ రాధాకృష్ణన్ నాయర్ ఆధ్వర్యంలో అశేష భక్తజనుల సమక్షంలో అత్యంత భక్తి శ్రద్ధలతో సాంప్రదాయపద్ధంగా అంగరంగ వైభవంగా సోమవారం నిర్వహించారు. కల్లూరు పట్టణంలోని శ్రీ కనకగిరి శివాలయం ఆవరణలో ఏర్పాటు చేసిన అయ్యప్ప స్వామి జన్మ దిన వేడుకలలో భాగంగా అయ్యప్ప స్వామి ఉత్సవ విగ్రహాన్ని ఏర్పాటు చేసి పంచామృతాభిషేకం నెయ్యాభిషేకం, పూలాభిషేకం, అష్టోత్తర శతనామావళి తదితర పూజా  కార్యక్రమాలు నిర్వహించారు. తదుపరి ఉత్సవ మూర్తి అయ్యప్ప స్వామి ని పట్టు వస్త్రములు ,పూలమాలలు వివిధ ఆభరణములు, సుగంధ ద్రవ్యములతో స్వామివారిని సుందరంగా అలంకరించి ధూప దీప నైవేద్యములతో అశేష భక్తజనుల హరినామ స్మరణ నడుమ ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా కనకగిరి శివాలయంలో కొలువై ఉన్న పరమశివుని దర్శించుకుని భక్తులు తీర్థ ప్రసాదములు స్వీకరించారు. అనంతరం అయ్యప్ప భక్త బృందం ఆధ్వర్యంలో దాతలు అందించిన విరాళములతో  సుమారు 3000 మంది భక్తులకు మహా అన్నదాన కార్యక్రమం చేపట్టారు. అన్నదాన కార్యక్రమాన్ని స్థానిక ఎస్సై షేక్ షాకీర్ ప్రారంభించారు. అయ్యప్ప స్వామి జన్మదినం వేడుకల అనంతరం రాత్రి అయ్యప్ప స్వామి ఉత్సవమూర్తి విగ్రహాన్ని ట్రాక్టర్ పై ఏర్పాటుచేసి సుందరంగా అలంకరించి కోలాటం నృత్యాలతో మేళ తాళాలతో కల్లూరు పట్టణ పురవీధుల్లో ఘనంగా ఊరేగింపు నిర్వహించారు." అయ్యప్ప స్వామి జన్మ దిన వేడుకలలో పుర ప్రముఖులు గురు స్వామి కోనందల రాధాకృష్ణ నాయర్, అయ్యప్ప స్వామి భక్త బృందం నిర్వాకులు మల్లాది బసవయ్య, గండు సత్యం, బలగాని శ్రీను,బొల్లం శంకర్ గౌడ్, బొడ్డు తిరుపతిరావు గౌడ్, బొల్లం నాగేంద్ర కుమార్ గౌడ్,  బొల్లం ఉపేంద్ర గౌడ్, ఎం మల్లయ్య ఎన్ వెంకట్ ,జెల్ల తిరుమల్ , కె గోపి, నడికొప్పుల నరసింహారావు, డాక్టర్ వలసాల ఉదయ్ కిరణ్, తదితరులు పాల్గొన్నారు.

# పోలీసు హెడ్ క్వార్టర్స్ లో ఘనంగా హోలీ వేడుకలు

ఖమ్మం బ్యూరో,మార్చి25(జనంసాక్షి)

పోలీసు హెడ్ క్వార్టర్స్ లో హోలీ వేడుకలు ఘనంగా నిర్వహించారు. పోలీస్ కమిషనర్ సునీల్ దత్ సమక్షంలో పోలీసు సిబ్బంది రంగులు జల్లుకుంటూ సందడి చేశారు. పోలీస్ బ్యాండ్ చప్పుళ్లతో హెడ్ క్వార్టర్స్ దద్దరిల్లిపోయింది. పోలీస్ హెడ్ క్వార్టర్స్ ఎదుట ఉన్న కవాతు మైదానంగా అధికారులు, సిబ్బంది కలిసి నృత్యాలు చేశారు. ఈ ఉత్సవాల్లో అడిషనల్ డీసీపీ నరేష్ కుమార్, స్పెషల్ బ్రాంచ్ ఏసీపీ ప్రసన్న కుమార్, ఏఆర్ ఏసీపీలు నర్సయ్య, సుశీల్ సింగ్, రిజర్వ్ ఇన్స్పెక్టర్లు కామరాజు, శ్రీశైలం, సురేష్,.అప్పలనాయుడు, సిఐలు రమేష్, శ్రీహరి, ఇతర అధికారులు చేతులు కలిపి ఉత్సాహంగా సందడి చేశారు.

## ఆలయ శంకుస్థాపన కార్యక్రమంలో పాల్గొన్న ఎమ్మెల్యే మట్టా రాగమయి

కల్లూరు, మార్చి 25( జనం సాక్షి)

కల్లూరు మేజర్ గ్రామపంచాయతీ పరిధిలోని పెద్ద చెరువు కట్ట మీద గల శ్రీ శివ ఆంజనేయ స్వామి ఆలయం ప్రాంగణంలో శ్రీ శ్రీ శ్రీ కనకదుర్గ అమ్మ వారి నూతన దేవాలయం నిర్మాణం సందర్భంగా సోమవారం ఎమ్మెల్యే మట్టారాగమై, రాష్ట్ర కాంగ్రెస్ పార్టీ నాయకులు డాక్టర్ మట్టా దయానంద్ దంపతులు పలువురు భక్తులు కాంగ్రెస్ పార్టీ శ్రేణులతో కలిసి భూమి పూజ శంకుస్థాపన కార్యక్రమంలో పాల్గొన్నారు. తొలుత ఆలయ అర్చకులు హైటెక్ పూజారి ఆధ్వర్యంలో వేదమంత్రాలతో పూర్ణకుంభంతో మేళతాళాలతో ఎమ్మెల్యే రాఘమై దంపతులకు ఘన స్వాగతం పలికారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మట్టరాగ మై,దయానంద దంపతులుశ్రీ శివాంజనేయ స్వామి ఆలయంలో స్వామివారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం పలువురు భక్తులు ఆలయ పూజారి ఆధ్వర్యంలో ఎమ్మెల్యే మట్టారాగమై, దయానంద్ దంపతులను శాలువాలతో ఘనంగా సత్కరించారు. ఈ కార్యక్రమం లో కల్లూరు పట్టణ, మండలం కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు, గ్రామస్తులు భక్తులుపాల్గొన్నారు.



### మతోన్మాద బీజేపీ, మోడీని  పార్లమెంట్ ఎన్నికలలో

# ఓడించడమే భగత్ సింగ్ కి ఇచ్చే నివాళి..

వైరా ,మార్చి25(జనంసాక్షి)




మతోన్మాద బీజేపీ, మోడీని వచ్చే ఎన్నికలలో ఓడించడమే భగత్ సింగ్ కి ఇచ్చే నివాళి అని, భగత్ సింగ్ స్ఫూర్తితోమతోన్మాదంపై, సామ్రాజ్యవాదం లకు వ్యతిరేకంగా పోరాడాలనీ రైతు సంఘం జిల్లా కార్యదర్శి బొంతు.రాంబాబు, డి.వై.యఫ్.ఐ రాష్ట్ర కమిటీ సభ్యులు చింతల.రమేష్ లు పిలుపునిచ్చారు.ఈ సందర్భంగాడి.వై.యఫ్ .ఐ,యస్.యఫ్.ఐ,రైతు,వ్య.కా.స ప్రజా సంఘాల వైరా పట్టణ కమిటీల ఆధ్వర్యంలో స్థానిక బోడేపుడి భవన్ లో"ప్రజాస్వామ్య పరిరక్షణ దినం"సభనీ డి.వై.యఫ్.ఐ పట్టణ కార్యదర్శి షేక్.నాగుల్ పాషా అద్యక్షతన సభ నిర్వహించడం జరిగింది. సభ ప్రారంభానికి ముందుగా భగత్ సింగ్ చిత్రపటానికి పూల మాల వేసి ఘనంగా నివాళులర్పించారు.అనంతరం బోడేపుడి భవన్ నుండి బస్టాండ్ మీదుగా రింగ్ రోడ్డు సెంటర్ వరకు కాగడాల ప్రదర్శన నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో వారు ముఖ్య అతిథులుగా పాల్గొని మాట్లాడుతూ బ్రిటిష్ సామ్రాజ్య వాదానికి వ్యతిరేకంగా ,దేశ స్వాతంత్ర్యం కోసం అతి చిన్న వయసులోనే ప్రాణత్యాగం చేసిన వీరులు వారన్నారు.జలియన్ వాలీబాగ్ దురంతంతో ప్రభావితమైన ఆయన జీవితం.స్వాతంత్ర్యం కోసం పార్లమెంటు పై పొగబాంబు లతో దాడి చేసి బ్రిటీష్ వాడిని భయపెట్టాడన్నారు.తన సిద్దాంతాలను కోర్టు నుంచి ప్రజలకు చేరవేసేందుకు ఉపయోగించుకున్నారు. మతోన్మాదం ఈ దేశానికి చాలా ప్రమాదకరమైనదని నాడే ఆయన చెప్పారన్నారు.ఇప్పుడు కేంద్ర ప్రభుత్వం ఎన్నికల సందర్భంగా పౌరసత్వ చట్ట%శీ% సిఎఎ అమలు చేస్తూ ప్రజలను మతాలవారీగా విడదీసి ఎన్నికల్లో లబ్ది పొందాలని బిజెపి ప్రయత్నం చేస్తుందని,ఈ మతోన్మాద ఆలోచనలు తిప్పి కొట్టాలని అన్నారు. భగత్ సింగ్ ఉరిశిక్ష సమయంలో నూ భయపడలేదని నేను పోతే నాలాంటి భగత్ సింగ్ లు వేలాది మంది పుడతారు. ఈ దేశాన్ని బ్రిటిష్ వాడి దాస్య సృంఖలాల్లో నుంచి కాపాడుకుంటారని చెప్పారన్నారు.ఈ దేశంలో కుల ,మత ,పేద ,ధనిక తారతమ్యాలు లేకుండా బ్రతకాలంటే సోషలిజమే మార్గమని చెప్పారన్నారు. ఆయన ఆశయ స్ఫూర్తి ని ముందుకు తీసుకెళ్తు సమస్యలపై సమరశీల పోరాటాలు నిర్వహిస్తున్నామన్నారు.బీజేపీ,మోడీ నిజమైన దేశభక్తులైతే భగత్ సింగ్ కి భారతరత్న ఎందుకు ప్రకటించలేదని,భగత్ సింగ్ స్ఫూర్తితో విద్యార్థులు, యువత పోరాడాలనీ వారు పిలుపునిచ్చారు.అందుకే వచ్చే పార్లమెంట్ ఎన్నికలలో మతోన్మాద బీజేపీ, మోడీని ఓడించడమే భగత్ సింగ్ కి ఇచ్చే నివాళి అన్ని భగత్ సింగ్ స్ఫూర్తితో మతోన్మాధంపై,సామ్రాజ్యవాదం లకు వ్యతిరేకంగా పోరాడాలనీ వారు పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో , తెలంగాణ రైతు రైతు సంఘం నాయకులు చింతనిప్పు.చలపతిరావు, పైడిపల్లి సాంబశివరావు,మాజి ఎంపీపీ బొంతు.సమత, గుమ్మా నరిసింహారావు, నారికొండ అమరేంద్ర, మందడపు రామారావు, డివైఎఫ్ఐ నాయకులు మాడపాటి సుజాత,చిత్తారు మురళి,రామారావు, ఎస్ ఎఫ్ ఐ నాయకులు ప్రేమ్ పుప్పాల నాగరాజు, నాగిరెడ్డి, సిఐటియు నాయకులు అనుమోలు రామారావు సుంకర సుధాకర్ తోట నాగేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

## కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి విజయమే లక్ష్యంగా  సమిష్టిగా కృషి చేయాలి

కల్లూరు, మార్చి 24(జనం సాక్షి).



దేశవ్యాప్తంగా త్వరలో జరగనున్న పార్లమెంటు ఎన్నికల్లో విజయమే లక్ష్యంగా, కాంగ్రెస్ పార్టీ అధిష్టానం ఆదేశాల మేరకు ఖమ్మం పార్లమెంట్ అభ్యర్థిగా ఎన్నికల రణరంగంలో నిలిచిన కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి విజయం కోసం ప్రతి ఒక్కరు సమిష్టిగా కృషి చేయాలని కల్లూరు మండల కాంగ్రెస్ పార్టీ నాయకులు పసుమర్తి చందర్రావు ,ఏనుగు సత్యంబాబు, లింగన్న బోయిన పుల్లారావులు పార్టీ శ్రేణులకు పిలుపునిచ్చారు. కల్లూరు పట్టణ పరిధిలోనిడీఎస్పీ ఫంక్షన్ హాల్ లో ఆదివారం సాయంత్రం మండల కాంగ్రెస్ పార్టీ ముఖ్య నాయకులు కార్యకర్తలు అభిమానుల సమావేశం మండల కాంగ్రెస్ పార్టీ నాయకులు ఏనుగు సత్యంబాబు పసుమర్తి చందర్రావు, జాతీయ బీసీ సంక్షేమ సంఘం జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ లింగన్న బోయిన పుల్లారావు ల ఆధ్వర్యంలో జరిగింది., ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ కష్టకాలంలో ఉన్న సమయంలో ఎవరు ఆదుకోలేదని, ఆవేదన వ్యక్తం చేశారు. సామాన్య కార్యకర్త నుంచి ఒక స్థాయి నాయకులుగా చెప్పుకునే మండల నాయకులు, కాంగ్రెస్ పార్టీ శ్రేణులు ,అభిమానులు, అంతా సమిష్టిగా యుద్ధంలో పోరాడిన సైనికులు లాగా పనిచేసి ప్రజలను చైతన్యపరిచి గత ఏడాది నవంబర్లో జరిగిన అసెంబ్లీ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ విజయం కోసం అహర్నిశలు కష్టపడ్డారన్నారు.కార్యకర్తలు పార్టీ శ్రేణుల అభిప్రాయాలను వారి యొక్క మనోభావాలను గౌరవిస్తూ ఎన్నికల సందర్భంగా ప్రజలకు ఇచ్చిన హామీలను 100 రోజుల్లోనేముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నాయకత్వంలో ప్రజలకు సంక్షేమ పథకాలు అమలు చేస్తున్నట్లు పేర్కొన్నారు.గత బిఆర్ఎస్ పార్టీలో అనేక రకాల పదవులు అనుభవించి అధికార పెత్తనం చెలాయించి, కాంగ్రెస్ పార్టీ నాయకుల మీద కార్యకర్తల మీద అనేక అక్రమ కేసులు బనాయించి వివిధ రకాలుగా ఇబ్బందులు పెట్టిన కొంతమంది మండల స్థాయి నాయకులు అధికార వ్యామోహంతో స్వార్థ రాజకీయ ప్రయోజనాల కోసం , కాంగ్రెస్ పార్టీలో చేరేందుకు వివిధ రకాల మార్గాల ద్వారా రకరకాల ప్రయత్నాలు చేస్తున్నారని అలాంటి వారిని పార్టీలో చేర్చుకునే ప్రసక్తే లేదంటూ స్పష్టం చేశారు. ఇదే  తరుణంలో పార్టీ నాయకులుసభలో మాట్లాడుతుండగా సమావేశానికి హాజరైన కాంగ్రెస్ పార్టీ శ్రేణులు కొత్తవారు వద్దు పాత వారే ముద్దు అంటూ ముక్తకంఠంతో నినాదాలు చేశారు. గతంలో కాంగ్రెస్ పార్టీకి కృషిచేసిన గ్రామీణ ప్రాంతాల్లోని నాయకులు కార్యకర్తల అభిప్రాయం మేరకు సామాన్య కార్యకర్తలను చేర్చుకుంటే ఎలాంటి ఇబ్బంది ఉండదని తెలిపారు. రాజకీయ మనుగడ కోసం స్వప్రయోజనాల కోసం ఇతర పార్టీలలో పనిచేసిన మండల స్థాయి నాయకులను చేర్చుకుంటే మాత్రం భవిష్యత్తులో కష్టపడి గెలిపించుకున్న కార్యకర్తలకు కాంగ్రెస్ పార్టీకి తీవ్ర నష్టం వాటిల్లుతుందని ఆవేదన వ్యక్తం చేశారు, జిల్లా మంత్రులు తుమ్మల నాగేశ్వరరావు పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి డిప్యూటీ సీఎం మల్లు భట్టి విక్రమార్క స్థానిక శాసన సభ్యురాలు డాక్టర్ మట్టా దయానంద్ రాగమయి ఆదేశాల మేరకు వారి అడుగుజాడల్లో నడుస్తూ కాంగ్రెస్ పార్టీ అభివృద్ధి లక్ష్యంగా ఖమ్మంపార్లమెంటు స్థానం నుంచి పోటీ చేసే కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి విజయం కోసం సమన్వయంతో పార్టీ శ్రేణులంతా  వ్యవహరిస్తూ అహర్నిశలు కష్టపడి పని  చేస్తామని స్పష్టం చేశారు. "కొత్తవారు వద్దు పాత వాళ్ళే ముద్దు" అనే నినాదంతో సమావేశం దద్దరిల్లింది.